పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# జిల్లా పరిషత్ 392, మండల పరిషత్ 1042 నామినేషన్లు దాఖలు : జిల్లా కలెక్టర్ నాగరాణి

**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జడ్పీటిసి స్థానాలకు 392, ఎంపీటీసీ స్థానాలకు 1042 నామినేషన్లు తాకలైనవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం భీమవరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరిషత్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు తమకు అందలేదని తెలిపారు. నామినేషన్ల కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ జరిగిందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 392 నామినేషన్లు స్వీకరించినట్లు వెల్లడించారు. అలాగే ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి గురువారం వరకు 1,042 నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమణ, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి దోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల జెడ్పీటీసీ పోరు..
# గెలుపు ఎవరిది?

## కూటమి అభ్యర్థి కరుటూరి సత్య శ్రావణి.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుసనబోయిన విజయలక్ష్మి మధ్య పోటీపై ఆసక్తి

**ద్వారకాతిరుమల, అక్టోబర్ 23( ప్రభాతవార్త ):** ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో జెడ్పీటీసీ ఎన్నికల రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారుతోంది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా కూటమి బలపరిచిన కరుటూరి సత్య శ్రావణి, వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న బుసనబోయిన విజయలక్ష్మి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. దీంతో మండలంలో జెడ్పీటీసీ పీఠం ఎవరిని వరించనుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

### కూటమి అభ్యర్థిగా కరుటూరి సత్య శ్రావణి

స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మద్దతుతో కూటమి అభ్యర్థిగా కరుటూరి సత్య శ్రావణి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తల మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగిన ఆమెకు మండలవ్యాప్తంగా ఎలాంటి స్పందన లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

### వైఎస్సార్‌సీపీ నుంచి బుసనబోయిన విజయలక్ష్మి

మరోవైపు వైఎస్సార్‌సీపీ తరఫున బుసనబోయిన విజయలక్ష్మి పోటీలో ఉండటంతో ఎన్నికల పోటీకి ప్రాధాన్యత పెరిగింది. కూటమి అభ్యర్థికి దీటుగా తమ పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో ముందుకు సాగడం వైఎస్సార్‌సీపీకి కీలకంగా మారనుంది.





### గెలుపును నిర్ణయించేది ఏమిటి?

ఈ ఎన్నికల్లో గ్రామస్థాయి నాయకుల ప్రభావం, పార్టీ కార్యకర్తల సమన్వయం, అభ్యర్థుల ప్రజాసంబంధాలు, స్థానిక సమస్యలపై వారి వైఖరి, ఓటర్ల ఆదరణ వంటి అంశాలు కీలకంగా ఉండనున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు, యువతకు ఉపాధి వంటి సమస్యలపై అభ్యర్థులు ప్రజలకు ఏం చెబుతారన్నది కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది.

### చివరికి ప్రజాతీర్పే కీలకం!

ద్వారకాతిరుమల మండలంలో కూటమి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల మధ్య పోటీపై ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఎవరు గెలుస్తారనే నిర్ణయానికి రావడం సాధ్యం కాదు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా స్పష్టతకు రానుంది. ప్రచారం, ప్రజల స్పందన, ఎన్నికల సరళి తదితర పరిణామాలపై ఫలితం ఆధారపడి ఉంటుంది. గెలుపు ఎవరిది? ప్రజల మద్దతు ఎవరికి? ద్వారకాతిరుమల మండల జెడ్పీటీసీ ఎన్నికల్లో తుది సమాధానం ఓటర్ల తీర్పే!

# కూటమి ద్వారానే నూజివీడు అభివృద్ధి మంత్రి పార్థసారథి



**నూజివీడు,అక్టోబరు 23 ప్రభాతవార్త:** నూజివీడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 26వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కొలుసు చిన్ని కృష్ణ తరపున రాష్ట్ర మంత్రి పార్థసారథి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి క్షేమ సమాచారాలు, అవసరాలు తెలుసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తెలిపిన సమస్యలు రోడ్లు, డ్రైనేజీలు త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉంది అని ఒక గంట మాత్రమే త్రాగునీరు అందుతుందని త్రాగునీటి సమస్యను ఇళ్ళ సమస్య చిన్న చిన్న ఉద్యోగ ఉపాధి వంటి ప్రాథమిక సమస్యలను మంత్రి కు తెలియజేయగా అవసరాల మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి పట్టాలు లేనివారికి అందించాలని కోరగా, నిబంధనలను అనుసరించి తక్షణమే పట్టాలు అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. మరికొంతమంది పింఛన్లు తదితర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా పట్టణంలో రూ.70 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఉదాహరణకు రూ.4 కోట్లతో మొగల్ చెరువు అభివృద్ధి, 5 పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. రూ.150 కోట్లతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు, పింఛన్లు, అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులతో బహుళ జాతి సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించాయని, తద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు రూ. 8 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చాయని అన్నారు.ఆగిరిపల్లి నుండి నూజివీడు సి,సి,రోడ్డు, హనుమాన్ జంక్షన్ రోడ్డు, ద్వారకా థియేటర్ రోడ్డు, పలు అభివృద్ధి ఈ రెండు న్నర సంవత్సరాల్లో అభివృద్ధి చేశామన్నారు.అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు గారి కూటమి ప్రభుత్వాన్ని బలపరిచి, మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా, కౌన్సిలర్ అభ్యర్థి కె, చిన్ని కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలు.. మండుతున్న రైతన్న గుండె

- చుక్క నీరు లేని చెరువులు
- కరుణించని వరుణ దేవుడు
- వేంపాడు మేజర్ కు నీరు విడుదల చేయాలని కోరుతున్న అన్నదాతలు
- ముచ్చుకైనా కానరాని తుఫాను ప్రభావం







**ప్రభాతవార్త చాట్రాయి**

చాట్రాయి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో పంటను రక్షించుకునేందుకు అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిపడినంతగా పడకపోవడంతో రైతుల కష్టాలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. చెరువులలో చుక్కనీరు లేకపోయినప్పటికీ బోర్ల సహాయంతో నాట్లు వేసిన రైతులకు వాతావరణం చుక్కలు చూపిస్తోంది. బంగాళాఖాతంలో వాయుగుండం పడిందని తుఫాన్ వస్తుందని రైతులు గత నెల రోజుల నుండి ఎదురుచూపులు చూసినా ప్రయోజనం లేకుండా పోయింది. తుఫాన్ ప్రభావం మెట్ట ప్రాంతానికి చూపించకపోవడంతో రైతులు అల్లాడుతున్నారు. మండలంలో ఏ గ్రామంలో చెరువులోనూ చుక్క నీరు లేకపోవడంతో వరుణదేవుడు కరుణ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మండలంలో సుమారు 12 వేల ఎకరాలలో వరి పంట సాగు చేస్తుండగా 30శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. వరి పంటకు నష్టం వాటిల్లి అవకాశం ఉందని రైతులు ఆందోళనలనలో ఉన్నారు. వర్షాలు పడకపోతే పంట చేతికి రావటం కష్టమని బోరున విలపిస్తున్నారు. చెరువులలో నీరు లేకపోవడంతో బోర్లు కూడా మొరాయిస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసిన పంటని కాపాడుకునేందుకు రైతులు పడుతున్న కష్టం ఇంతంత కాకుండా ఉంది. నాగార్జునసాగర్ వేంపాడు మేజర్ కాలువకు నీరు విడుదల చేయాలని అప్పుడే పంటలు కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని పలువురు రైతులు కోరుతున్నారు. దీనిపై మంత్రి పార్థసారథి స్పందించి నీరు విడుదలకు ప్రయత్నం చేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలంలో కనీస వర్షపాతం నమోదు కాకపోవటంతో బోర్లు నుండి వచ్చే నీరు కూడా రోజురోజుకీ తగ్గిపోతుందని భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపాతం, గాలిలో తేమ శాతం, ఎండిన పంటలను పరిశీలించి కరువు మండలం గా ప్రకటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రకటించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి కాలువకు నీరు విడుదల చేయటంతో పాటు కరువు మండలంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మాదకద్రవ్యాల రహిత భారత్ కోసం
# 3,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర

### 62 ఏళ్ల వయసులో యువతలో చైతన్యం నింపేందుకు ఇందుకూరి విజయలక్ష్మి సైకిల్ యాత్ర అభినందనీయం : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,



**భీమవరం అక్టోబర్ 23, ప్రభాతవార్త**

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించేందుకు ఇందుకూరి విజయలక్ష్మి చేపట్టిన సైకిల్ యాత్రను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం 62 ఏళ్ల వయసులో ఆమె చేపట్టిన ఈ యాత్ర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్ ప్రచారంలో భాగంగా ఇందుకూరి విజయలక్ష్మి అక్టోబర్ 22న భీమవరంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుంచి తన సైకిల్ యాత్రను ప్రారంభించారు. భీమవరం నుంచి న్యూఢిల్లీ వరకు సుమారు 3,000 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ, మార్గమధ్యంలో కళాశాలలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై దాని ప్రభావం, యువత భవిష్యత్తుపై పడే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ యాత్రను డిసెంబర్ 10న న్యూఢిల్లీలో ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.యాత్ర ప్రారంభించిన మొదటి రోజే జిల్లాలోని సుమారు ఆరు కళాశాలలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, తమ కుటుంబాలు మరియు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సందేశం అందించారు. ఈ యాత్ర ద్వారా సుమారు లక్ష మందిని కలిసి అవగాహన కల్పించాలని టార్గెట్ పెట్టుకున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇందుకూరి విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆమెను అభినందిస్తూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఆమె చేపట్టిన సైకిల్ యాత్ర మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బి. నవ్య



**భీమవరం అక్టోబర్ 23, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పశ్చిమ గోదావరి జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బి. నవ్య శుక్రవారం జిల్లాలో పర్యటించి ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతున్న కేంద్రాలను సందర్శించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బి. నవ్య, భీమవరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆమె ఛాంబర్‌లో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమావేశమయ్యారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పురోగతి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, సంబంధిత అంశాలపై చర్చించారు.

# జనసందోహం నడుమ పద్మాదేవి నామినేషన్.. కూటమి శ్రేణుల భారీ ర్యాలీ





**కైకలూరు, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):** కైకలూరు మండలంలో కూటమి బలపరిచిన జనసేన పార్టీ ఎంపీపీ అభ్యర్థి, బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్ఆర్) సతీమణి బూరుబోయిన పద్మాదేవి శుక్రవారం పందిరిపల్లిగూడెం ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ర్యాలీ సందడిగా సాగింది.కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆశీస్సులతో ఉదయం 8 గంటలకు కొల్లేటికోట పెద్దింట్లమ్మ వారి ఆలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జడ్పీటీసీ అభ్యర్థి బలే ఏసు రాజు, కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొల్లి వరప్రసాద్ (బాబీ)తో కలిసి బూరుబోయిన పద్మాదేవి ర్యాలీగా బయలుదేరారు.కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ర్యాలీలో ఎన్నికల సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తల నినాదాలు, అభిమానుల ఉత్సాహం మధ్య ర్యాలీ కొనసాగింది. అనంతరం పద్మాదేవి కైకలూరు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రవికుమార్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు.నామినేషన్ అనంతరం పద్మాదేవి మాట్లాడుతూ, తనకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ కి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమత్స త్రినాధరాజు,కూటమి నాయకులు పోలవరపు లక్ష్మి రాణి, పంది రాధాకృష్ణ, పడమట వాసు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి భారీ ర్యాలీ ఎమ్మెల్యే చిర్రి ఆధ్వర్యంలో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల నామినేషన్లు



**జీలుగుమిల్లి, అక్టోబర్-23, (ప్రభాతవార్త)** మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) అభ్యర్థులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ పత్రాలను సమర్పించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో మండలంలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.ముందుగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను మండల రిటర్నింగ్ అధికారి సాయిబుచ్చారావుకు అందజేశారు.నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు వీరే:-జీలుగుమిల్లి నుంచి కారం సుజాత, కామయ్యపాలెం నుంచి సోదేం విజయకుమారి, వంకవారిగూడెం నుంచి కుంజా రాంబాబు, తాటియాకులగూడెం నుంచి జాస్తి హేమ, రాచన్నగూడెం నుంచి వెన్నెం మాధవి, అంకన్నగూడెం నుంచి జమ్మి గోపి, ములగలంపల్లి నుంచి వనమా శాంతి, దర్భగూడెం నుంచి పద్దం వెంకటకృష్ణ, పి. అంకంపాలెం నుంచి బుద్ధా రజిని నామినేషన్లు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గద్దమణుగు రవికుమార్, పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, బండారు అనిల్ కుమార్, ఉండవల్లి సోమసుందరం, జాస్తి సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, గుడపాటి పుల్లయ్య, గుడపాటి అరుణ్ కుమార్, పానుగంటి శ్రీను, నాలి శ్రీను, సంకుల రామకృష్ణ, గూడెల్లి లక్ష్మీనారాయణ, కోర్స దుర్గారావు, తమ్మన సాంబ, చాపా రవి, మరీదు కొండయ్య, పండు, నారాయణ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, కిరణ్, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు, చప్పిడి హరికృష్ణ, చిర్రి శ్రీను, కోలా మధు, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, సొంటి రామకృష్ణ, కక్కిరాల శ్రీను, సాదు చెన్నారావు, మందపాటి సూర్య, పేరుబోయిన దాము, భరగడ రాజు, మద్దాల రమేష్, దేవుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహా నివేదన

**భీమవరం అక్టోబర్ 23 ప్రభాతవార్త** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా భీమవరం త్యాగరాజ భవనంలో శుక్రవారం మహా నివేదన, అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం, వర్తక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి 59వ వార్షిక మహోత్సవంలో భాగంగా అమ్మవారిని ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి మహా నివేదన చేసి హారతులు ఇచ్చి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించామని యువజన సంఘం అధ్యక్షుడు మంద విజయ్ భాస్కర్ తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించామని, ముగింపు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించామని, వేలాది మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి -విజయలక్ష్మి

**భీమవరం అక్టోబర్ 23 ప్రభాతవార్త** డ్రగ్స్ అలవాట్లతో లక్షల మంది చనిపోయారని, జీవితాలను



నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అంతర్జాతీయ అవార్డు గ్రహితరాలు ఇందుకూరి విజయలక్ష్మి అన్నారు. భీమవరం నుంచి డిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన విజయలక్ష్మిను శుక్రవారం పలు విద్యాసంస్థల సభ్యులు సత్కరించి వీడ్కోలు పలికారు. భీమవరం డిఎన్నార్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల, కేజీఆర్ఎల్ కళాశాల, శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల, అర్ఆర్ డిఎస్ కళాశాల, జెఎల్ బి హైస్కూల్లో విద్యార్థులతో విజయలక్ష్మి మాదక ద్రవ్యాలపై మాట్లాడారు. అనంతరం డిఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు, శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, కేజీఆర్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఐ రామచంద్ర మూర్తి, అర్ఆర్ డిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, జెఎల్ బి హైస్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి లు వారిని అభినందించి సత్కరించారు. డిసెంబర్ 10వ తేదీ వరకు భీమవరం నుంచి డిల్లీ వరకు సుమారు 3 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులను చైతన్య వంతులను చేయడానికి చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నామని వారు అన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత రెండో రోజులుగా 12 వేల మంది విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై విజయలక్ష్మి అవగాహన సదస్సులను నిర్వహించారని, భీమవరం నుంచి డిల్లీ వరకు సైకిల్ యాత్ర ప్రారంభమయిందని అన్నారు. ఈ సైకిల్ యాత్ర విజయవంతం అవ్వాలని హైదరాబాద్ కు చెందిన గాయత్రి పీఠం అధ్యక్షులు రమేష్ వర్మ రూ లక్ష 10 వేలు అందించారని అన్నారు. అనంతరం భీమవరం మీదుగా సైకిల్ యాత్ర మచిలీపట్నం వైపు సాగింది. కార్యక్రమంలో ఆర్ నాగేశ్వరరావు, మోహన్ దాస్, ఆయా విద్య సంస్థల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనులకు దోమతెరలు పంపిణీ

**జీలుగుమిల్లి, అక్టోబర్-23, (ప్రభాతవార్త)**మండల కేంద్రం జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పరిధిలోని మలేరియా సమస్యాత్మక గ్రామాలైన బర్రింకలపాడు, మడకం వారిగూడెంలో శుక్రవారం మందు కలిపిన దోమతెరలను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యాధికారి డా. మణికంఠేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగాఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మందు కలిపిన ఈ దోమతెరలు సుమారు మూడేళ్లపాటు పనిచేస్తాయని తెలిపారు. వీటిని సక్రమంగా వినియోగించడం ద్వారా దోమల వల్ల వ్యాపించే మలేరియా తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. దోమతెరలను ఇతర అవసరాలకు ఉపయోగించకుండా, వాటి ఉద్దేశానికి అనుగుణంగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) శ్రీనివాసరాజు, హెల్త్ అసిస్టెంట్లు కూరం ప్రసాద్, రవీంద్ర, ప్రధానోపాధ్యాయుడు పుల్లారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ రేవతి, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చాట్రాయి జెడ్పిటిసి అభ్యర్థిగా శేఖర్



**చాట్రాయి, అక్టోబరు 23 ప్రభాతవార్త** చాట్రాయి మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తేళ్లూరి శేఖర్ ను ఖరారు చేసింది. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శేఖర్ మంత్రి పార్థసారథి కి అత్యంత సన్నిహితంగా ఉండటంతో ఎట్టకేలకు జడ్పిటిసి సీటు సాధించారు. మండలంలో ఐ వి ఆర్ కాల్స్ ద్వారా చేసిన సర్వేలో కూడా శేఖర్ కు మంచి మార్కులు రావడంతో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకోగా శుక్రవారం నామినేషన్ వేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన శేఖర్ పది మందితో కలిసి మెలిసి ఉండటంతో పాటు తన స్వగ్రామమైన బూరుగు గూడెం గ్రామ అభివృద్ధికి మంత్రి పార్థసారథి ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పదంలో పయనింప చేస్తున్నారు. జడ్పిటిసి సీటు కోసం మండలంలో దాదాపు ఆరుగురు పోటీ పడగా శేఖర్ కు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించింది. మండల వ్యవస్థ అవిర్భావం నుండి జడ్పిటిసి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ దక్కించుకోలేకపోయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో పాటు చాట్రాయి మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతుండటంతో మంత్రి ఆశీస్సులతో ఈసారైనా జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందా లేదా అనే ఉత్కంఠ సర్వత్రా వినపడుతోంది. చాట్రాయి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాలుగు గ్రామాలలో బలం గట్టిగా ఉండటంతో మిగిలిన గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చినప్పటికీ విజయం సాధించటం కష్టంగా మారుతుంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి పార్థసారథి చాట్రాయి మండల చరిత్రను తిరగరాశారు. ఎన్నడూ లేని విధంగా 5వేలకు పైగా మెజార్టీని సాధించి గెలుపొందారు. అదే ఊపు జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో కనపడితే జడ్పిటిసి ఎంపీపీ విజయం నల్లేరుపై నడక లాగా సాగే అవకాశం ఉంది. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండలంలో అన్ని గ్రామాల క్యాడర్ సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జనసేన తీర్థం పుచ్చుకున్న వైసిపి మాజీ ఎంపీటీసీ చింతగుంట్ల

**చాట్రాయి, అక్టోబర్ 22 ప్రభాతవార్త** చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామ మాజీ ఎంపీటీసీ మాజీ మండల వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు చింత గుంట్ల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్తలు మరీదు శివరామకృష్ణ మరియు బర్మా ఫణిబాబు సమక్షంలో గురువారం పార్టీలో చేరారు.జనసేన పార్టీ అధినేత ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, గ్రామాల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి నచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయినట్లు మాజీ ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వరావు తెలిపారు.



# ఆరుగొలను పేట టీడీపీ నేతకు సతీవియోగం



**చాట్రాయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త** చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పానుగళ్ళ కోటేశ్వరరావు భార్య సీతామహాలక్ష్మీ (45)శుక్రవారం గుండె పోటుతో మృతి చెందింది. సమాచారం తెలియడంతో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లా తెలుగుదేశం నాయకులు మందపాటి బసవరెడ్డి, కందుల కృష్ణ, బొట్టు లక్ష్మణరావు, మందలపు జగదీష్ పలువురు మృతదేహానికి నివాళులు అర్పించారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## -7 ఎంపీటీసీ స్థానాలకు 32 నామినేషన్లు-రెండు జెడ్పీటీసీలకు నాలుగు నామినేషన్లు

**వేలేరుపాడు, అక్టోబర్ 23 (ప్రభాత వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేలేరుపాడు మండలంలో నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజున వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి టీడీపీ నుంచి 6, కాంగ్రెస్ నుంచి 3, వైఎస్సార్‌సీపీ నుంచి 8, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నుంచి 7, సీపీఐ నుంచి 2, సీపీఎం నుంచి 1, జనసేన నుంచి 5 నామినేషన్లు దాఖలయ్యాయి.మొత్తం 32 నామినేషన్లు నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పీఎన్‌వీ శేఖర్ దొర తెలిపారు.అలాగే రెండు జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు. మండల ఎస్సై నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. శనివారం జరగబోయే స్క్రూటినింగ్లో ఎవరు బరిలో నిలుస్తారో తెలియాల్సి ఉంది.



# అత్తిలి మండలం లో మూడోరోజు 36 నామినేషన్లు

**అత్తిలి, అక్టోబర్ 23( ప్రభాత వార్త )**అత్తిలి మండలంలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవ ర్గాల కోసం మూడో రోజు 36 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి యు మంగ పతిరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున 10, జనసేన తరుపున 4, వైసీపీ తరపున 21, ఇతరులు ఒకటి వంతున నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మూడు రోజులకు మొత్తం 89 నామినేషన్లు దాఖలు కాగా టిడిపి తరఫున 30, జనసేన తరపున 12, వైసీపీ తరఫున 43, బిజెపి తరఫున 2, ఇతరులు 2 చొప్పున నామినేషన్లు వేసినట్టు తెలిపారు. నామినేషన్ వేసిన ప్రముఖుల్లో మాజీ సర్పంచ్ కందుల కల్పన, మాజీ పంచాయతీ సభ్యులు కోరిపల్లి హరి, కూసంపూడి రామచంద్రరావు, బొంతు నాగార్జున, ఎడ్లపల్లి మణికుమార్, కాకర్ల త్రిమూర్తులు, ఆదారి సత్యవతి, ఉన్నారు.

# రేలంగి కూటమి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం



**ఇరగవరం, అక్టోబర్ 23 (ప్రభాత వార్త )**ఇరగవరం మండలం రేలంగి 1 వ ఎంపీటీసీ కోసం జనసేన అభ్యర్థిగా కాసాని వెంకన్న బాబు, 2 వ ఎంపీటీసీ కోసం టిడిపి అభ్యర్థిగా కామన కృష్ణ పావని,3 ఎంపీటీసీ కోసం టిడిపి అభ్యర్థిగాచీలి సత్య శ్రీ, పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చుక్కా సాయి బాబా టిడిపి పార్టీ అధ్యక్షులు కామన రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి అబ్బులు, బిజెపి మండల మోర్చా ఆకుల సుబ్బారావు, కూటమి నాయకులు గూడూరి నాగరాజు, కామన ఏడుకొండలు, జట్టు బోయిన నాగేశ్వరరావు, మంగిన శ్రీనివాసరావు, పామర్తి సుబ్రమణ్యం, పసుపులేటి సత్యనారాయణ, హర్ష, చీలి అశోక్, పాతూరి మోషే, గుడాల శ్రీనివాసరావు యువత కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దువ్వలో జనసేన అభ్యర్థుల నామినేషన్లు



**తణుకు, అక్టోబర్ 23( ప్రభాతవార్త )** తణుకు మండలం దువ్వ గ్రామంలో కూటమి అభ్యర్థి పెంటపాటి స్వప్న ఎంపీటీసీ 1 జనసేన పార్టీ తరపున నామినేషన్ వేసారు. కొయ్యల నళినీ దేవి ఎంపీటీసీ 2 జనసేన పార్టీ తరపున నామినేషన్ వేసారు. జనసేన మండల అధ్యక్షుడు చిక్కాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కార్గో బుకింగ్కు క్యూఆర్ కోడ్

**తణుకు, అక్టోబర్ 23( ప్రభాత వార్త )** ఆర్టీసీ కార్గో బుకింగ్ విధానంలో వినియోగదారుల సౌకర్యం కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ ఎడిఎల్ సుధారాణి తెలిపారు. వినియోగదారులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి వివరాలు నమోదు చేస్తే ఫ్రీ బుకింగ్ నెంబర్ వస్తుందన్నారు. ఆ నెంబర్ బుకింగ్ ఆపరేటర్కు ఇవ్వడం ద్వారా వారి సిస్టంలోకి వివరాలు నమోదు అవుతాయని తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవుతుందన్నారు. కార్గో ఆదాయ అభివృద్ధికి వ్యాపారులు వినియోగదారులు సహకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ బుకింగ్ కౌంటర్ ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ షేక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.




# నవంబర్ 21న ప్రత్యేక లోక్ అదాలత్

**తణుకు,అక్టోబర్ 23( ప్రభాతవార్త )** రాష్ట్ర న్యాయ సేవల సంస్థ వారి ఉత్తర్వుల మేరకు నవంబర్ 21న నీగోషబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ , 1881,చెక్ బౌన్స్ కేసులు రాజీ కోరకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తణుకు 4 వ అదనపు జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో ఇరు పార్టీలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి ఇష్ట ప్రకారం కేసులు మీడియేషన్ ద్వారా, ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ ద్వారా రాజీ చేస్తారని తెలిపారు. కోర్టు లలో కేసులు పెండింగ్ ఉన్న ఫైనాన్స్ కంపెనీల అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత

## -100 శాతం స్ట్రయిక్ రేట్ లక్ష్యం: ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు, అక్టోబర్ 23( ప్రభాత వార్త )** తణుకు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను సమష్టి నిర్ణయంతో పూర్తి చేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలోని 56 ఎంపీటీసీ, మూడు జెడ్పీటీసీ స్థానాలకు కూటమి అభ్యర్థులను నిర్ణయించి, వారితో నామినేషన్లు దాఖలు చేయించినట్లు పేర్కొన్నారు. తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నాయకత్వంలో మూడు పార్టీల జిల్లా అధ్యక్షులు, సమన్వయ కమిటీల చర్చల అనంతరం అభ్యర్థులను ఖరారు చేసినట్లు వివరించారు.తణుకు నియోజకవర్గంలోని మూడు జెడ్పీటీసీ స్థానాల్లో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీకి, ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయించినట్లు తెలిపారు. అత్తిలి జెడ్పీటీసీ స్థానం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శిరగాని నాగేశ్వరరావు (నాగు), తణుకు రూరల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం నుంచి మట్టా వెంకటేశ్వరరావు (వెంకట్), ఇరగవరం జెడ్పీటీసీ అభ్యర్థిగా బీజేపీ నుంచి పంపన మహాలక్ష్మిలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఎంపీపీ పదవుల విషయంలో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీకి, ఒక స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మొత్తం 56 ఎంపీటీసీ స్థానాలకు కూటమి పార్టీల మధ్య స్థానాల పంపకం పూర్తయింది. అత్తిలి మండలంలో మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు తెలుగుదేశం పార్టీకి 14, జనసేన పార్టీకి 5, బీజేపీకి ఒక స్థానాన్ని కేటాయించామన్నారు. తణుకు రూరల్ మండలంలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానాలకు గాను తెలుగుదేశం పార్టీకి 10, జనసేన పార్టీకి 6, బీజేపీకి ఒక స్థానాన్ని కేటాయించినట్లు చెప్పారు. ఇరగవరం మండలంలో మొత్తం 19 ఎంపీటీసీ స్థానాలకు గాను తెలుగుదేశం పార్టీకి 12, జనసేన పార్టీకి 7 స్థానాలను కేటాయించామని వెల్లడించారు. ఇరగవరం మండలంలో జెడ్పీటీసీ స్థానాన్ని బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఆ మండలంలో ఎంపీటీసీ స్థానాన్ని బీజేపీకి కేటాయించలేదని తెలిపారు. మొత్తంగా 56 ఎంపీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 36, జనసేన పార్టీ 18, బీజేపీ రెండు స్థానాల్లో పోటీ చేయనున్నాయని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో మహిళలకు, యువతకు, సీనియర్ నాయకులకు సముచిత ప్రాధాన్యత కల్పించినట్లు కూటమి నాయకులు తెలిపారు. మొత్తం 56 ఎంపీటీసీ స్థానాల్లో 30 మంది మహిళలు, 26 మంది పురుషులు పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్హతలకు కూడా ప్రాధాన్యత ఇచ్చామని, పదో తరగతి నుంచి డిగ్రీ, పీజీ, న్యాయ విద్య, బీఈడీ వంటి ఉన్నత విద్యను అభ్యసించిన వారు అభ్యర్థులుగా ఉన్నారని వివరించారు. ఎంపీటీసీ స్థానాల కేటాయింపులో వివిధ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్లు కూటమి ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. ఈ విధంగా మహిళలకు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా అభ్యర్థుల ఎంపిక జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ లేని కొన్ని స్థానాల్లోనూ ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఎస్సీ వర్గంలో మాల సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.ఓసీ వర్గంలో కాపు సామాజిక వర్గానికి చెందిన 17 మంది, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఉన్నట్లు వివరించారు. బీసీ వర్గంలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన 11 మంది, గౌడ సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు, తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు, గవర సామాజిక వర్గానికి చెందిన ఒకరు, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఒకరు, కొప్పువెలమ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు, అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఒకరు, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఒకరు, బురగ బలిజ సామాజిక వర్గానికి చెందిన ఒకరు, ఇతర వర్గాలకు చెందిన నలుగురు అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. అగ్నికుల క్షత్రియులు, నాయి బ్రాహ్మణులు వంటి వర్గాలకు సైతం ఎంపీటీసీ అభ్యర్థులుగా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. తణుకు నియోజకవర్గంలోని 56 ఎంపీటీసీ, మూడు జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించడమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య ఎలాంటి అపోహలకు తావులేకుండా, పరస్పర సహకారంతో ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలకు భిన్నంగా, అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించడమే తమ విధానమని కూటమి నాయకులు తెలిపారు. రాష్ట్రంలో గత రెండున్నర సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని తణుకు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తే గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించే దిశగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేస్తారని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

# మండవల్లిలో కూటమి అభ్యర్థుల ప్రచార జోరు..

## -ఓటర్లను కలిసిన పల్లపోతు సహదేవుడు, కాట్రగడ్డ శంకర్

**మండవల్లి, అక్టోబర్, 23(ప్రభాతవార్త):** మండవల్లి గ్రామంలో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎంపీటీసీ అభ్యర్థి పల్లపోతు సహదేవుడు, జడ్పీటీసీ అభ్యర్థి కాట్రగడ్డ శంకర్ జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇరగవరం లో మొత్తం 90 నామినేషన్లు



**ఇరగవరం,అక్టోబర్ 23( ప్రభాతవార్త)** ఇరగవరం మండలంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడో రోజు తెలుగు దేశం పార్టీ నుండి 18 , జనసేన పార్టీ నుండి 10 , వై.యస్.ఆర్. సి. పి పార్టీ నుండి 12 , బి .జె .పి పార్టీ నుండి 1 ఇండిపెండెంట్ నుండి 2 మొత్తం 43 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి కె వి వి సత్యనారాయణ తెలిపారు. మూడు రోజులలో తెలుగు దేశం పార్టీ నుండి 27, జనసేన పార్టీ నుండి 19, వై.యస్.ఆర్. సి. పి పార్టీ నుండి41, బి .జె .పి పార్టీ నుండి 1, ఇండిపెండెంట్ అభ్యర్థుల నుండి 2 మొత్తం 90 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఎంపీడీవో ఏ. శ్రీనివాసు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి మండలంలో 91 నామినేషన్‌లు

**ఆగిరిపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త** ఆగిరిపల్లి మండలంలో 18 ఎంపీటీసీ స్థానాలకు 91 నామినేషన్లు దాఖలు అయినాయి స్పెషల్ ఆఫీసర్ విలియం తెలియజేశారు. 21 తేది న 4, 22వ తేదీన 40, 23న 47 నామినేషన్లు దాఖలు అయినాయి . నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయిందని విలియం తెలిపారు. టిడిపి 32, వైఎస్ఆర్సిపి 46, బిజెపి 2 ఐ ఎన్ సి రెండు ఇండిపెండెంట్ ఆరు జేఎస్పి 8 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. టిడిపి వైఎస్ఆర్ పార్టీ రెండు భారీ ర్యాలీలతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు నిర్వహించి, ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు లేకుండా నామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.

## పుంతల ముసలమ్మ శరన్నవరాత్రి వేడుకలు ముగింపు



**నరసాపురం అక్టోబర్ 23 ప్రభాతవార్త** నరసాపురం పాలంకి మాణిక్యం వీధిలో సుమారు 135 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీశ్రీశ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రభోత్సవ వేడుకలలో కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులతో నరసాపురం ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు కి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సాదర స్వాగతం పలికి, అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. గరగల నృత్యాలు, పులి డ్యాన్సులు, బాణాసంచా మరియు డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ప్రభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోటిపల్లి శ్రీ రాంబాబు, గుగ్గిలపు బుజ్జిబాబు, చినిమిల్లి త్రిమూర్తులు, ఘంటా వీరవెంకట సత్యనారాయణ తదితరులతో పాటు కొవ్వలి ఫాలోవర్స్, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనుమంట్రలో మూడు రోజుల్లో 81 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు

**పెనుమంట్ర, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)**మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా



సాగింది. మండలంలోని 17 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మూడు రోజుల్లో మొత్తం 81 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి గజ్జెల పిచ్చయ్య శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. పార్టీల వారీగా తెలుగుదేశం పార్టీ నుంచి 28, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 39, జనసేన పార్టీ నుంచి 8, సీపీఎం నుంచి ఒకటి, బీజేపీ నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించినట్లు ఆయన తెలిపారు. మొత్తం నామినేషన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అత్యధికంగా దరఖాస్తులు దాఖలు అయ్యాయి. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి గజ్జెల పిచ్చయ్యతో పాటు తహసీల్దార్ టి. రాజరాజేశ్వరి, ఎంపీడీవో చింతా కూర్మ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

### -తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు 54 నామినేషన్లు దాఖలు

**జీలుగుమిల్లి అక్టోబర్ 23, (ప్రభాతవార్త)** మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలకు మూడు రోజుల్లో మొత్తం 54 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆఖరిరోజుఅక్టోబరు 23న మూడో రోజు అత్యధికంగా 23 నామినేషన్లు నమోదయ్యాయి.జీలుగుమిల్లి స్థానంలో అత్యధికంగా 8 నామినేషన్లు దాఖలయ్యాయి. వంకవారిగూడెంలో 7 నామినేషన్లు సమర్పించారు. దర్భగూడెం, తాటియాకులగూడెం, రాచన్నగూడెం, ములగలపల్లి స్థానాల్లో ఆరేసి నామినేషన్లు దాఖలయ్యాయి.అంకన్నగూడెం, పి. అంకంపాలెం, కామయ్యపాలెం స్థానాల్లో ఐదేసి నామినేషన్లు నమోదయ్యాయి.వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## కొత్తపల్లికి ముమ్మరంగా కొవ్వలి ప్రచారం





**నరసాపురం అక్టోబర్ 23 ప్రభాతవార్త** నరసాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థుల తరపున ప్రచారం జోరుగా సాగింది.ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.జనసేన పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కొత్తపల్లి శైలజ, తెలుగుదేశం పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోటిపల్లి లక్ష్మిలతో కలిసి ఆయన వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలిశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. నరసాపురం పట్టణ సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కూటమి అభ్యర్థుల విజయం ఎంతో కీలకమని, సైకిల్ మరియు గాజుగ్లాసు గుర్తులకు ఓటు వేసి చైర్‌పర్సన్ అభ్యర్థి కొత్తపల్లి శైలజను, కౌన్సిలర్ అభ్యర్థి కోటిపల్లి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కొవ్వలి ఫాలోవర్స్ మరియు వార్డు

## ములగలంపల్లి ఎంపీటీసీ స్థానానికి సీపీఐ అభ్యర్థి తామా అరుణ నామినేషన్



**జీలుగుమిల్లి, అక్టోబర్ 23, (ప్రభాతవార్త)** మండలంలోని ములగలంపల్లి ఎంపీటీసీ స్థానానికి సీపీఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి తామా అరుణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ లో ప్రజా సమస్యలను ప్రశ్నించడానికి కమ్యూనిస్టులు అభ్యర్థులు ఉండటం ఎంతో శ్రేయస్కామని ఆమె తెలిపారు. లేదంటే సమస్యలు పక్కదారి పట్టే ప్రమాదం ఉందని, ఇందు కోసం తనను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొప్పుల నాగరాజు, గడ్డ కొక్కిర గడ్డ ఆనంద్ పాల్గొన్నారు.

## వైసిపి జెడ్పిటిసి ఎంపీపీల ప్రచారం



**నరసాపురం రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త** నరసాపురం మండలం ఈశాన్య "గొంది" గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం కావించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయ్యందని నరసాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిని యడ్లపల్లి ఉమా సుధ కోరారు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని నరసాపురం మండలం ఎంపీపీ కాండిడేట్ ముదునూరి మాత్రాజు ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తాము అన్నారు గాని ఏ ఒక్కరికైనా ఇచ్చారా? అని కూటమిని నిలదీశారు జరిగిన మోసాన్ని గమనించి ఓటేయ్యండి... గొంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని వర్ధనపు కవిత కోరారు.లిఈ ప్రచారంలో వైయస్సార్ నాయకులు కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉమా సుధ నామినేషన్



**నరసాపురం రూరల్ ప్రభాత వార్త**నరసాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థినిగా నామినేషన్ వేసిన రుస్తుంబాధ యడ్లపల్లి వారి తోటకు చెందిన యడ్లపల్లి ఉమాసుధ. మద్దతుగా నిలిచిన నాయకులు.

## మొగల్తూరు మండల వైసీపీ నాయకుడు సాధనాల నాగరాజు సతీమణి సాధనాల ఎస్తేరు రాణి నామినేషన్ దాఖలు



**నరసాపురం ప్రభాతవార్త**మొగల్తూరు మండల వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు సాధనాల నాగరాజు సతీమణి సాధనాల ఎస్తేరు రాణి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలంతా తనకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మండలంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆమె కోరారు.

## 19ఎంపీటీసీ స్థానాలకు 71 నామినేషన్లు: మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీవన్ ప్రతాప్

**కాళ్ళ అక్టోబర్ 23 (ప్రభాతవార్త)** మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలకు 71 నామినేషన్ దాఖలు అయినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీవన్ ప్రతాప్ తెలిపారు. రెండు నామినేషన్లు మొదటి రోజు రాగా, రెండవ రోజు 40 నామినేషన్లు, మూడవరోజు 29 నామినేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. మూడు రోజులకు 71 నామినేషన్ వచ్చినట్లు ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు. భారతీయ జనతా పార్టీ-2 , సిపిఎం-1, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -2, జనసేన పార్టీ-8, తెలుగుదేశం పార్టీ-29, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్-24, స్వతంత్రం-5 నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీవన్ ప్రతాప్, ఎంపీడీవో నాగేశ్వరరావులు తెలిపారు.

## రామరాజు నరసాపురం టు ఉండి

### - టిడిపి నియోజకవర్గ కన్వీనర్ పై చర్చలు



**నరసాపురం... ప్రభాతవార్త** నర్సాపురం నియోజకవర్గం లో ప్రతిరోజు ఏదో ఒక కారణంతో 10 15 గ్రామాలు పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ తెలుగుదేశం పార్టీని దాదాపు పది సంవత్సరాలుగా భుజాన మోస్తున్న పొత్తూరి రామరాజు ఒక్కసారిగా ఉండిలో ప్రత్యక్షం కావడం ఈ నియోజకవర్గంలో చాలా మందికి బోధపడని అంశం. ఉండి నియోజకవర్గంలోని ఉండి మండలం నుంచి రామరాజు జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఆయన ఓటు ఎక్కడ ఉండడంతో ప్రారంభంలో అదొక సమస్యగా మారి చివరకు జవాబు దొరికింది. అన్ని అనుకున్నట్లు జరిగి పార్టీ హై కమాండ్ రామరాజును ఆశీర్వదిస్తే జిల్లా పరిషత్ చైర్మన్ గా ఆయన ఎన్నికయ్యే అవకాశం ఉంది. అయితే ఆ కుర్చీ జనసేన కా సైకిల్ గా అనేది ఇంకా తేలేదు. దాన్నిబట్టి ఆయన భవిష్యత్తు ఉంటుంది. ఒకవేళ రామరాజు పదోన్నతి పొందితే నరసాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గా ఎవరు ఉంటారు అనేది ఇప్పుడు చర్చ జరుగుతోంది. కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు బండారు ప్రతాప్ నాయుడు ఈ పదవికీ పోటీలో ఉన్నారు. రామరాజు ఉండి నుండి గెలిస్తే నరసాపురంలో ఈ చర్చ ఆసక్తికరంగా సాగుతుంది.

## ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ నేరస్తుల బైండోవర్



**పెనుమంట్ర, అక్టోబర్ 23 (ప్రభాతవార్త)** మండలంలో గతంలో మద్యం అక్రమ రవాణా, గంజాయి తదితర ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన 11 మంది పాత నేరస్థులను ఎన్నికల నేపథ్యంలో గుర్తించి బైండోవర్ చేసినట్లు తణుకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. వీరినిపెనుమంట్ర మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహసీల్దార్ ఎదుట వారిని హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సొంత పూచీకత్తుపై విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం రవాణా, ఇతర ఎక్సైజ్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు నిఘా పెంచినట్లు తెలిపారు. పార్సిల్ కార్యాలయాలు, బస్టాండ్లతో పాటు జాతీయ రహదారులపై వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం: సీపీఐ



**వేలేరుపాడు, అక్టోబర్ 23 (ప్రభాత వార్త):** రానున్న స్థానిక ఎన్నికల్లో సీపీఐ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము ధీమా వ్యక్తం చేశారు. భూదేవిపేటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టీడీపీతో బహిరంగంగానే పొత్తు పెట్టుకుని పోటీ చేస్తున్నామని, బీజేపీతో ఎలాంటి పొత్తు లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. రామవరం, మేడేపల్లి ఎంపీటీసీ స్థానాలకు సీపీఐ అభ్యర్థులు కరటం సువర్ణ, కారం భవాని నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పిట్టా ప్రసాద్, సన్నేపల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో 83 నామినేషన్లు దాఖలు

**తణుకు, అక్టోబర్ 23 (ప్రభాత వార్త )** తణుకు మండల పరిషత్తు ఎంపీటీసీ స్థానాల కోసం మూడు రోజుల లో 83 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. మూడవరోజు 30 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. బీఎస్పీ తరఫున 3, బిజెపి తరఫున 2, సిపిఎం తరపున 1, కాంగ్రెస్ తరపున 1, జనసేన తరపున 12, టిడిపి తరపున 22,వైసీపీ తరపున 36 స్వతంత్రులు 6 వంతున నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

## ముసునూరులో 73 మంది నామినేషన్



**ముసునూరు,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ముసునూరు మండల వ్యాప్తంగా 73 మంది వివిధ పార్టీల నుండి ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లుగా ముసునూరు ఎన్నికల అధికారి ఎన్ .పి. సుందరి తెలిపారు. ఆఖరి రోజు నామినేషన్లు అధికంగా వచ్చాయి. టిడిపి పార్టీకి 33 నామినేషన్లు,వైసీపీకి 34, జనసేనకు రెండు, కాంగ్రెస్ పార్టీకి ఒకటి, సిపిఐ తరపున ఒకటి, ఇండిపెండెంట్ లు ఇద్దరు నామినేషన్ దాఖలు చేసినట్లుగా ఆమె వివరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. వైసిపి పార్టీకి టిడిపి పార్టీ కన్నా ఒక నామినేషన్ ఎక్కువ వచ్చింది. ముసునూరు నుండి సిపిఐ పార్టీ తరఫున ఒకరు నామినేషన్ వేశారన్నారు. నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో తహసీల్దార్ డి.ప్రశాంతి, ఎండిఓ ఏసుబాబు, డిప్యూటీ ఎండిఓ వసంత వాణి,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో మొత్తం 102 ఎంపీటీసీ నామినేషన్లు



**నూజివీడు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** నూజివీడు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్లు 3 వ రోజు శుక్రవారంతో పూర్తయ్యాయి. నూజివీడు మండలంలో 3 రోజులలో మొత్తంగా 102 ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవికుమార్ శుక్రవారం రాత్రి తెలిపారు. ఆయన మాట్లాడుతూటీడీపీ 44,వైయస్సార్సీపి 44,జనసేన 4, బీజేపీ 3, సీపీఐ 2,కాంగ్రెస్ 1,ఇండిపెండెన్స్ 4 గురు నామినేషన్స్ దాఖలు చేసినట్లు చెప్పారు.

## శివాత్మానంద ఆశ్రమంలో పూజలు



**కాళ్ళ అక్టోబర్ 23( ప్రభాతవార్త)** మండల కేంద్రమైన కాళ్ళ శివాత్మానంద ఆశ్రమంలో శుక్రవారం విశేష పూజలు, అభిషేకాలు హోమాలు నిర్వహించారు. మండలం నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి మేకా గీతామహాలక్ష్మి-మేకా మహంకాళి(కాళీ చరణ్) దంపతులు మరకత బాన లింగానికి, శ్రీ చక్ర మెరువుకు, కాలభైరవునకు, నవగ్రహాలకు, శ్రీ రాజరాజేశ్వరీ దేవికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. యాజ్నిక బ్రహ్మ పుల్లేటికుర్తి శేష మణిదీప్ శర్మ( చిన్నా), లచే విశేష పూజలు అభిషేకాలు హోమాలు జరిపారు. ఆశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ మాట్లాడుతూ ఆశ్రమంలో ప్రతి శుక్రవారం హోమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యురాలు గా పోటీ చేస్తున్న గీతామహాలక్ష్మి మాట్లాడుతూ జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం అందజేసిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురాం కృష్ణంరాజుకు, కొటికలపూడి గోవిందరావుకు, జుత్తిగ నాగరాజుకు, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మకు, ఊరికి కనకరాజు సూర్యనారాయణ రాజు( సూరి) కి, మంతెన రామరాజుకు( కలువ పూడి రాంబాబు)కు, కనుమూరి భరత్ కు, పివి ఎల్ నరసింహారాజుకు, ముత్యాల వెంకటేశ్వరరావుకు( రత్నం) ఎరుబండి రామాంజనేయులుకు, మా వెంట ఉండి మమ్మల్ని నడిపిస్తున్న జన సైనికులకు, కూటమి నాయకులకు, వీర మహిళలకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ వ్యవస్థ పనితీరుపై భావి భారత పౌరులకు అవగాహన : ఎఎస్పి విశ్వనాధ్



**భీమవరం, అక్టోబర్ 23 : ప్రభాతవార్త** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు 2026 లో భాగంగా పోలీసువ్యవస్థ,పనితీరుపై భావి భారత పౌరులకు అవగాహన కల్పించే ముఖ్య ఉద్దేశ్యం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వ హణ అని పశ్చిమగోదావరి జిల్లా అదనపు ఎస్పి డి విశ్వనాథ్ వెల్లడించారు. శుక్రవారం నాడు భీమవరంలోని దుర్గాపురం బి.వి.రాజు పురపాలకోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన "ఓపెన్ హౌస్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ పాఠశాలలు, కళాశా లల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యా రు. ఈ సందర్భంగా, పోలీసులు తమ విధి నిర్వహణలో ఉపయోగించే అధునాతన ఆయుధాలైన, ఏకే 47, 9ఎంఎం పిస్టల్, .303 తుపాకీ, కమ్యూనికేషన్ వ్యవస్థ, బాంబ్ డిటెక్షన్ పరికరాలు మరియు అల్లర్ల నిరోధక సామగ్రి (రైట్ గేర్) గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. అనంతరం, శక్తి టీమ్ మరి యు ఈగల్ టీమ్ సభ్యులు విద్యా ర్థులకు అత్యంత కీలకమైన సామాజిక అంశా లపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' పట్ల అప్రమత్తంగా ఉండటం, 'శక్తి యాప్' వినియోగం, సైబర్ నేరాలు జరుగు తున్న తీరు - వాటిని నివారించే మార్గాలు, మాదకద్రవ్యాల (డ్రగ్స్) వలన కలిగే తీవ్ర దుష్ప్రభావాలు మరియు వాటి బారిన పడ కుండా తీసుకో వాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ డి విశ్వనాథ్ విద్యార్థులను ఆప్యాయంగా పలక రించి, వారిలో ఉత్సాహం నింపారు. వారడిగిన పలు సందేహాలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సునుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో ఉన్న త లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయ ణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మ దున్నీషా, మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) ఇ ఇందు మతి, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె వరప్ర సాద్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజేష్, మరి యు ఇతర పోలీసు అధికారు లు, సిబ్బం ది మరి యు విద్యార్థులు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.